క్లుప్తంగా

లింగంపేట ఎస్సైగా వెంకట్‌రావు



లింగంపేట(ఎల్లారెడ్డి): లింగంపేట ఎస్సైగా వెంకట్‌రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నస్రుల్లాబాద్ ఏఎస్సైగా విధులు నిర్వహించి పదోన్నతిపై లింగంపేట ఎస్సైగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి శాంతిభద్రతల పరిరక్షణ కోసం అందరం కలిసి కృషి చేయాలన్నారు.

'ఉపాధి' పనుల పరిశీలన



లింగంపేట(ఎల్లారెడ్డి): శెట్పల్లి, అయ్యపల్లి శివార్లలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం ఎంపీడీవో నరేశ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల హాజరు పట్టికలను తనిఖీ చేశారు. అలాగే నర్సరీ, కంపోస్టు షెడ్డు, శ్మశానవాటికలు, పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. ఉపాధి పనులు కొలతల ప్రకారం, కూలి డబ్బులు గిట్టుబాటు అ య్యేటట్లు పనులు చేపట్టాలన్నారు. ఎంపీవో మలహరి, శివరాం, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వార్డులలో కమిషనర్ పర్యటన



ఎల్లారెడ్డి: పట్టణంలోని పలు వార్డులను మున్సిపల్ కమిషనర్ మహేశ్ కుమార్ బుధవారం పరిశీలించారు. పట్టణంలోని 8, 9, 10వ వార్డులలో ఆయన తిరిగి మురికి కాలువలు, రోడ్లను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారాన్ని రోడ్డుపై వేయకుండా, చెత్త సేకరించే ఆటోలలో వేయాలని అన్నారు.

నష్టపరిహారం అందజేత



భిక్కనూరు: రెండు నెలల క్రితం మండలంలోని సిద్దరామేశ్వరనగర్ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిళ కుటుంబానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ రూ.5.50 లక్షల చెక్కును బుధవారం అందజేశారు. గత ఏడాది డిసెంబర్ 18న ఎంఎస్ఎన్ కంపెనీ కాంట్రాక్టు బస్సు ఢీకొనడంతో బస్వాపూర్‌కు చెందిన గుడ్డెంగారి సిద్దవ్వ మృతి చెందింది. ఆమె కుటుంబం నిరుపేద కావడంతో పాటు పెళ్లీడుకొచ్చిన ఇద్దరూ కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ విషయమై కాంగ్రెస్ నేతలు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన కంపెనీ ట్రాన్స్‌పోర్టు వారితో మాట్లాడి సిద్దవ్వ కుటుంబానికి నష్ట పరిహారం ఇచ్చేందుకు వారిని ఒప్పించారు. ఈ విషయమై కాంట్రాక్టర్ ఇచ్చిన ఈ చెక్కును సిద్దవ్వ కుమార్తెలకు షబ్బీర్ అలీ అందజేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీంరెడ్డి, నేతలు స్వామి, కిరణ్, జీవన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే చేరాలి



లింగంపేట(ఎల్లారెడ్డి): పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లోనే చేరాలని అధ్యాపకులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. బుధవారం శెట్పల్లి, శెట్పల్లిసంగారెడ్డి, పర్మళ్ల గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఈ మేరకు అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు గల వ్యత్యాసాన్ని విద్యార్థులకు వివరించారు. అనుభవజ్ఞులు, నిష్ణాతులైన అధ్యాపకులతో బోధన చేస్తున్నట్లు పేర్కొన్నారు. అధ్యాపకులు స్వామి, శ్రీకాంత్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి



నిజాంసాగర్(జుక్కల్): జీపీలకు ప్రభుత్వం నుంచి నిధులు వచ్చేలా చూడాలని కోరుతూ బుధవారం మండల పరిషత్ అధికారి ప్రవీణ్‌కు పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పంచాయతీలకు నిధులు మంజూరు చేయలేదని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లింపు, పంచాయతీల నిర్వహణ తమకు భారంగా ఉందని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు.



జిల్లా గ్రంథాలయ సంస్థలో.. చైర్మన్ ఎం.చంద్రకాంత్‌రెడ్డి, తదితరులు



జుక్కల్‌లో..



గాలీపూర్‌లో..



రామారెడ్డి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో..



బీబీపేటలో ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..



భిక్కనూరు చౌరస్తా వద్ద రామదండు ఆధ్వర్యంలో..



దోమకొండలో..



దేవునిపల్లిలో.. ఆర్యక్షత్రియ సంఘం నాయకులు



రాఘవపల్లిలో ..



బీబీపేటలో ర్యాలీ..

ఛత్రపతిని ఆదర్శంగా తీసుకోవాలి



ముంబోజీపేట తండా ప్రాథమిక పాఠశాలలో వేడుకల్లో పాల్గొన్న యువకులు, విద్యార్థులు

యువత మరాఠా యోధుడు, ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వివిధ రాజకీయ పార్టీల నాయకులు పేర్కొన్నారు. బుధవారం శివాజీ జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు గ్రామాల్లో శివాజీ చిత్రపటాలతో ఊరేగింపు నిర్వహించారు. బైక్ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. శివాజీ మహరాజ్ హిందూ ధర్మం కోసం నిరంతరం పోరాడారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



భిక్కనూరు మండలం రామేశ్వర్‌పల్లిలో శివాజీ జయంతి వేడుకలు



బాన్సువాడలో.. నివాళులర్పిస్తున్న ఆగ్రోస్ చైర్మన్ కాసుల, కాంగ్రెస్ నేతలు



నస్రుల్లాబాద్ బస్టాండ్‌లో.. హిందూ సంఘాల నేతలు



మాధవ్‌పల్లిలో ..



గుడిమెట్‌లో..



తెలంగాణ యూనివర్సిటీ సౌత్‌క్యాంపస్‌లో..



ధర్మారావ్‌పేట్‌లో..



ఎల్లారెడ్డిలో ర్యాలీని ప్రారంభిస్తున్న సీఐ రవీందర్‌నాయక్



తాడ్వాయిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్యక్షత్రియులు



నాగ్లూర్‌లో బైక్ ర్యాలీ తీస్తున్న యువకులు



రామారెడ్డి: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో..



తాడ్వాయిలో.. ఆర్యక్షత్రియులు



మల్లాపూర్‌లో..

దోసకాయపై ఛత్రపతి శివాజీ

మద్నూర్(జుక్కల్): మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆర్ట్స్ ఉపాధ్యాయుడు బాస బాల్‌కిషన్ బుధవారం ఛత్రపతి శివాజీ చిత్రాన్ని వినూత్నంగా దోసకాయపై గీసాడు. శివాజీ జయంతి సందర్భంగా పాఠశాలలో బాల్‌కిషన్ దోసకాయపై వేసిన చిత్రం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. నేటి సమాజంలో ప్రతి ఒక్కరు శివాజీ మహరాజ్ అడుగు జాడల్లో నడవాలని ఆయన కోరారు.



దోసకాయపై శివాజీ చిత్రం

మెనూ ప్రకారం భోజనం అందించాలి

• సబ్ కలెక్టర్ కిరణ్మయి

బాన్సువాడ: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. బుధవారం బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్ వేంకటేశ్వర దేవస్థానాన్ని ఆమె దర్శించుకున్నారు. అనంతరం బీర్కూర్ మండల కేంద్రంలో ఆమె పర్యటించారు. కేజీబీవీని సందర్శించి వంట సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అవెన్యూ ప్లాంటేషన్, అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సబ్ స్టేషన్‌ను సందర్శించి వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. తహసీల్దార్ లత, ఎంపీడీవో భానుప్రకాష్, ఎంపీవో, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఉన్నారు.



బీర్కూర్‌లోని కేజీబీవీలో వంట సరుకులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



గాంధారి(ఎల్లారెడ్డి): వేసవిలో పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలు, చెట్లు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్ ఆదేశించారు. ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్ బుధవారం గాంధారిలో పర్యటించారు. రాంపూర్ గడ్డ తండాను సందర్శించి పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. అనంతరం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి తహసీల్దార్ సతీష్ రెడ్డికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట పలువురు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

వంద శాతం పన్నులు వసూలు చేయాలి



బీబీపేట: గ్రామాల్లో వంద శాతం పన్నులు వసూలు చేయాలని డీఎల్‌పీవో శ్రీనివాస్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా బీబీపేటలో మురికి కాలువలు పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణ లోపించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్‌కు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రమేష్, కారోబార్ సిద్దరాములు, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేటి నుంచి నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

బాన్సువాడ: బాన్సువాడ పట్టణంలోని బేతాళస్వామి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన నల్లపోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం గురువారం ప్రారంభం కానుంది. నేడు పాత బాన్సువాడ హనుమాన్ ఆలయం నుంచి నల్ల పోచమ్మ విగ్రహం ఊరేగింపుగా తీసుకువస్తారు. 23వ తేదీ వరకు ఉత్సవం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

సాయి ఆలయ దశమ వార్షికోత్సవం

మద్నూర్(జుక్కల్): మండల కేంద్రంలో సాయిబాబా ఆలయ దశమ వార్షికోత్సవం గురువారం నిర్వహించనున్నట్లు సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు తరలిరావాలని వారు కోరారు.

పెద్దమ్మ తల్లికి బోనాల ఊరేగింపు

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో గురువారం పెద్దమ్మ తల్లికి బోనాల ఊరేగింపు నిర్వహించనున్నట్లు ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒక్కో బోనం తీసి మొక్కును తీర్చుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

బాన్సువాడ: పట్టణంలోని కొన బాన్సువాడ ఉన్నత పాఠశాలలో బుధవారం తపస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షల ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర బాధ్యులు రవీంద్రనాథ్ ఆర్య మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకు వెళ్లాలని అన్నారు. ప్రతీ విద్యార్థి లక్ష్యంతో పరీక్షలకు సన్నద్ధం కావాలని అన్నారు. మండల విద్యాధికారి నాగేశ్వర్‌రావు, ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూనేకర్ సంతోష్, తారాచంద్, కిష్టయ్య, సాయిలు, రాములు తదితరులున్నారు.

ఆధ్యాత్మికం

సీతలాదేవి మల్లికార్జున స్వామికి బోనాలు



లింగంపేట(ఎల్లారెడ్డి): శెట్పల్లిసంగారెడ్డిలో రజకుల ఆధ్వర్యంలో సీతలాదేవి మల్లికార్జున స్వామికి బుధవారం బోనాలు తీశారు. సీతలాదేవి మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంప్రదాయం ప్రకారం అమ్మవారికి బోనం సమర్పించారు.

మార్కండేయ ఆలయ 67వ వార్షికోత్సవం



భిక్కనూరు: పెద్దమల్లారెడ్డిలో హరిహర మార్కండేయ ఆలయ 67వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో శివ గంగాదేవి పార్వతి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. స్వామివారు, అమ్మవార్లకు ఒడిబియ్యం, కట్నకానుకలను సమర్పించుకున్నారు. ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు అల్లాడి సుదర్శన్, ప్రతినిధులు, బాలాజీ, వెంకటేశం, సిద్దరాములు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

ద్వాదశ జ్యోతిర్లింగాల స్థిరప్రతిష్ఠాపనోత్సవాలు

కామారెడ్డి అర్బన్: పట్టణ పరిధిలోని సరంపల్లి భూకన్‌పల్లి అంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో సీతారామ సహిత ద్వాదశ జ్యోతిర్లింగాల స్థిర ప్రతిష్ఠాపన ఉత్సవంలో భాగంగా రెండో రోజు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు గంగవరం అంజనేయశర్మ ఆధ్వర్యంలో సామూహిక యజ్ఞం చేసి, యంత్రాలు, ధ్వజం, శిఖరం, విగ్రహాలను స్థిరీకరించారు. సరంపల్లి మాజీ సర్పంచులు మామిండ్ల అంజయ్య, నిట్టు గంగాధర్, ముల్కరాజు, పాల సంఘం అధ్యక్షుడు ఆకుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆలయ వార్షికోత్సవాలు

దోమకొండ: ముత్యంపేటలో ఐదు రోజులుగా జరుగుతున్న ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలు బుధవారంతో ముగిశాయి. సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చక్కెర తీర్థం కార్యక్రమం జరిపారు. ఆలయ కమిటీ ప్రతినిధులు సిద్దగౌడ్, రామాగౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల నుంచి తొలగించి మా కడుపు కొట్టకండి

భిక్కనూరు: టోల్‌ప్లాజా ఏర్పడినప్పటినుంచి ఉద్యోగాలు చేస్తున్నామని, తమను ఉద్యోగాల నుంచి తొలగించి మా కడుపు కొట్టకండి అంటూ టోల్‌ప్లాజా కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు బుధవారం టోల్ ప్లాజా ఇన్‌చార్జి ప్రకాశ్‌కు వినతి పత్రం అందజేశారు. తాము నూతన కాంట్రాక్టు కంపెని చెప్పిన విధంగా విధులు నిర్వహిస్తామని, తమను తొలగించి కొత్త వారికి ఉద్యోగాలు ఇవ్వాలని చూడటం సమంజసం కాదన్నారు. అకస్మాత్తుగా తమను తొలగిస్తే మా కుటుంబాలు వీధిన పడుతాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.



భిక్కనూరు టోల్‌ప్లాజా ఇన్‌చార్జికి వినతి పత్రం అందజేస్తున్న కార్మిక సంఘం నేతలు

సంక్షిప్తం

ఫిజియోథెరపి క్యాంపు



ఎల్లారెడ్డిరూరల్: పట్టణంలోని భవిత కార్యాలయంలో బుధవారం ఫిజియోథెరపి క్యాంపు నిర్వహించారు. అంగవైకల్యం గల చిన్నారులకు ఫిజియోథెరపి వైద్యులు అరుణ్ పరీక్షలు నిర్వహించారు. చిన్నారులకు ప్రతిరోజు ఫిజియోథెరపికి సంబంధించిన వ్యాయామాలు చేయించాలని సూచించారు.

వాహనాల తనిఖీ

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండలంలోని కామారెడ్డి -ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై బుధవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. లైసెన్సులు, పొల్యూషన్, వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలులేని వారికి.. సీటు బెల్టులు, హెల్మెట్లు ధరించని వారికి జరిమానాలు విధించారు. పెండింగ్ చలానాలు కట్టేలా చర్యలు తీసుకున్నారు. ఏఎస్సై కొండల్‌రెడ్డి, పోలీసు సిబ్బంది, హోంగార్డులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న టీఎల్ఎం మేళా



సదాశివనగర్(ఎల్లారెడ్డి): కల్వరాల్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం టీఎల్ఎం మేళాను నిర్వహించారు. ఉన్నత పాఠశాల, కాంప్లెక్స్ ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి టీఎల్ఎం మేళాను నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. మేళాను డీఈవో రాజు పరిశీలించి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడిని అభినందించారు. ఎంఈవో యోసెఫ్ ఉన్నారు.

ఎల్‌వోసీ అందజేత

ఎల్లారెడ్డి: అనారోగ్యంతో బాధ పడుతున్న వ్యక్తికి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు బుధవారం ఎల్‌వోసీ చెక్కును అందజేశారు. ఎల్లారెడ్డి మండలం కళ్యాణి గ్రామానికి చెందిన ఆకుల నాగరాజు అనారోగ్యంతో నిమ్స్‌లో చికిత్స పొందుతుండడంతో ఆయనకు శస్త్ర చికిత్సల నిమిత్తం రూ.5 లక్షల ఎల్‌వోసీ చెక్కును అందించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

ఆర్టిజన్ వద్దు.. కన్వర్షన్ ముద్దు



భిక్కనూరు: ఆర్టిజన్ వద్దు.. కన్వర్షన్ ముద్దు అంటూ విద్యుత్ ఉద్యోగులు ఈనెల 20న హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధా వద్ద నిర్వహించనున్న ధర్నాకు తరలి రావాలంటూ ఛలో విద్యుత్ సౌధా వాల్‌పోస్టర్లను బుధవారం భిక్కనూరు 132 కేవీ ఉపకేంద్రం వద్ద ఆవిష్కరించారు. ప్రతి విద్యుత్ ఉద్యోగి ఈ ధర్నాకు తరలి రావాలని కోరారు. టీవీఏసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి గంగళ్ల స్వామి, జిల్లా వైస్ చైర్మన్ సతీష్, తదితరులున్నారు.

కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి

కామారెడ్డి టౌన్: సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు ధర్నా చేపట్టారు. సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పెండింగ్ వేతనాలను చెల్లించాలని, కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వెంకట్‌గౌడ్, అరుణ్, రాజనర్సు ఉన్నారు.